# నీటి పారుదల

☛ **ధర్మారెడ్డి కాలువను** సిరిపురం గ్రామము, రామన్నపేట మం॥ నుండి పెద్దచెరువు ఏ.పి.లింగోటం గ్రామము నార్కట్‌పల్లి మం॥ వరకు పొడిగించుట: ఈ పథకము ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 408, తేది 30-3-2005 ద్వారా రూ. 302.35 లక్షలతో 1467 ఎకరములకు నీరందించుటకు సాంకేతిక ఆమోదము పొందినది. పని పూర్తికావస్తున్నది.

☛ **పురాతన గండిపడిన పెద్దచెరువు ఎన్నారం గ్రా॥, రామన్నపేట మం॥ పునర్నిర్మాణం :**

ఈ పనికి రూ॥ 60.00 లక్షలతో 153 ఎకరముల ఆయకట్టుకు నీరు అందించుటకు సమగ్ర అంచనాలు ప్రభుత్వ ఆమోదము పొందబడినవి. సాంకేతిక ఆమోదము పొందబడినది. 60% పని పూర్తి అయినది.

☛ **లక్ష్మాపూర్ ఆనకట్ట మరమ్మత్తులు మరియు పెద్ద చెరువు మునిపంపుల వరకు ఫీడర్‌చానల్‌ను వెడల్పు చేయుట** మునిపంపుల గ్రా॥, రామన్నపేట మం॥:

ఈ పథకమునకు రూ. 34.25 లక్షలకు పరిపాలన ఆమోదము పొందబడినది. ఇందువలన 823 ఎకరముల ఆయకట్టు స్థిరీకరించబడును. జరిగిన పని పోను మిగతా పనిని వేరే ఏజెన్సీకి అపప్పగించే దశలో ఉన్నది.

☛ **బిక్కేరువాగుపై** రాతికట్టడము నిర్మించి, ఫీడర్ చానల్ వెడల్పుచేసి పెద్దచెరువు, కోటమర్తి గ్రామమునకు నీరందించుట కొరకు రూ. 30.60 లక్షలకు పరిపాలన అనుమతి లభించినది. సాంకేతిక ఆమోదము పొందబడి, పని పురోగతిలోనున్నది.

☛ **ఎర్ర చెరువు,** మక్త అనంతారం గ్రామం, బీబీనగర్ మండలము నుండి బునియాదిగాని చెరువు, పహిల్వాన్‌పూర్ గ్రామం, వలిగొండ మండలము వరకు ఫీడర్ చానల్ పొడిగించుట:

ఈ పనికి నీటివినియోగ అనుమతి లభించి రూ. 523 లక్షలకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 392, తేది 24-3-2005 ద్వారా 1500 ఎకరములకు నీరందించుటకు మరియు 560 ఎకరముల ఆయకట్టు స్థిరీకరించుటకు పరిపాలన ఆమోదము లభించినది. పని పురోగతిలో నున్నది.

☛ **మక్తా అనంతారం ఫీడర్ చానల్ బునియాదిగాని చెరువు,** పహిల్వాన్‌పూర్ గ్రామము నుండి వలిగొండ మోత్కూరు మరియు ఆత్మకూర్ (ఎం) మండలాల పరిధిలో గల చిన్ననీటి వనరులు నింపుతూ పెద్దచెరువు ధర్మారం గ్రామం వరకు పొడిగించుట: ఈ పథకమునకు 306 ఎం.సి.ఎఫ్.టి.ల నీరు వినియోగించుతూ 5395 ఎకరముల ఆయకట్టు స్థిరీకరించుటకు జలవినియోగ అనుమతి లభించినది. రూ. 930 లక్షలకు పరిపాలన మరియు సాంకేతిక ఆమోదము పొంది, టెండర్లు పిలవబడినది.

☛ ఉదయసముద్రం చెరువు పడవాటుపై కోటప్పమత్తడి (పికప్ వియర్) నిర్మాణము మరియు శేశమ్మగూడ ఆనకట్ట ఎత్తు పెంచి, ఫీడర్ చానల్‌ను పెద్ద చెరువు ముశంపల్లి గ్రా॥, నల్లగొండ మం॥ మరియు సోమరాజు చెరువు తిప్పర్తి గ్రా॥ మం॥ వరకు పొడిగించుట కొరకు పరిపాలన ఆమోదము ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 922, తేది 10-8-2004 ద్వారా రూ. 223 లక్షలకు ఆమోదింపబడి, అంచనాలు సాంకేతికంగా మంజూరి అయినది. దీనివలన 528 ఎకరములు కొత్త ఆయకట్టు మరియు 128 ఎకరముల ఆయకట్టు స్థిరీకరింపబడి నీటిపారుదల సౌకర్యము కలుగును. రూ. 79.94 లక్షల విలువగల పని చేయబడి మధ్యలో పనిని వదిలి పెట్టినందుకు ఇట్టి కాంట్రాక్టును రద్దు చేయబడినది మరియు మిగులు పనిని తిరిగి సాంకేతిక ఆమోదమునకు పై అధికారులకు పంపబడినది.

## ప్రణాళిక పథకముల వివరములు :

**1. తిప్పర్తివాగు ప్రాజెక్టు, గంగన్నపాలెం, తిప్పర్తి మండలము అలుగు ఎత్తు పెంచుట:**

సమగ్ర అంచనాలు రూ. 134.09 లక్షలకు ప్రభుత్వ ఆమోదము పొందినవి. దీనివలన 350 ఎకరముల ఆయకట్టు స్థిరీకరింపబడును. మరియు 100 ఎకరములు కొత్త ఆయకట్టు సాగులోనికి వచ్చును. పని పురోగతిలో ఉన్నది.

**2. కోతులగూడెం వాగుకు అడ్డముగా, జమ్మన్‌కోట, చింతపల్లి గ్రా॥, పెద్దవూర మం॥ వద్ద కొత్తచెరువు నిర్మాణము:-**

ఈ పనికి రూ. 14.5 లక్షలతో 75 ఎకరములకు నీరు అందించుటకు పరిపాలన ఆమోదము లభించినది. సాంకేతిక ఆమోదము పొందినది. పని పూర్తికావస్తున్నది.

**3. కోతులగూడెం వాగుకు అడ్డముగా, నాగార్జునపేట, చింతపల్లి గ్రా॥, పెద్దవూర మం॥ వద్ద కొత్తచెరువు నిర్మాణము :-**

ఈ పనికి రూ. 42.27 లక్షలతో 135 ఎకరములకు నీరు అందించుటకు సమగ్ర అంచనాలు పరిపాలన ఆమోదము పొందినవి. పని పూర్తికావస్తున్నది.

**4. ఆసిఫ్‌నగర్ కాలువ మరియు దీని పరిధిలోని చెరువుల మరమ్మతులు, వలిగొండ మం॥:**

ఈ పనికి సంబంధించిన అంచనాలు రూ. 124.69 లక్షలతో, 3770 ఎకరముల స్థిరీకరించుటకు ప్రభుత్వ ఆమోదము పొందినది. సాంకేతిక ఆమోదము పొంది పనులు పూర్తి అయినవి.

❋ ❋ ❋

**5. పురాతన గండిపడిన చందుకుంట, నర్సింహాపురం, మంగళపల్లి గ్రామం, నకిరేకల్ మండలం పునర్నిర్మాణము :-** ఈ పనికి రూ. 27.44 లక్షలతో, 53 ఎకరములకు నీరందించుటకు అంచనాలు ప్రభుత్వ ఆమోదము పొందబడినవి. పనిపూర్తి అయినది.

**6. తాటికల్ ఆనకట్ట సిస్టమ్ యొక్క ఎడమగట్టు ఫీడర్ చానల్‌ను వెడల్పుచేసి, పెద్దచెరువు, చందుపట్ల గ్రా॥, నకిరేకల్ మం॥ నింపుటకు :-** ఈ పనికి రూ. 21.20 లక్షలతో, 120 ఎకరములకు స్థిరీకరించుటకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 407, తేది 30-3-2005 ద్వార పరిపాలన అనుమతి లభించినది. పని పురోగతిలో ఉన్నది.

**7. పాలేరు నదికే అడ్డముగా పికప్‌వియర్ నిర్మాణము మరియు పర్రెకాలువ పునరుద్ధరణ:-** ఆగా మోత్కూర్ గ్రా॥ వేములపల్లి మం॥నకు నీరందించుటకు రూ. 33.20 లక్షలతో, 220 ఎకరములకు స్థిరీకరించుటకు పరిపాలన, అనుమతి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 523, తేది 27-4-2005 ద్వారా లభించినది. పని పురోగతిలో ఉన్నది.

**8. ఉప్పునీటి వాగుకు అడ్డముగా, జానపాడు గ్రా॥, నేరడుచర్ల మం॥ వద్ద ఆనకట్ట నిర్మాణము:-** ఈ పనికి రూ. 59.7 లక్షలతో, 200 ఎకరములకు నీరందించుటకు సమగ్ర అంచనాలు పరిపాలనా ఆమోదము లభించినది. పనిపురోగతిలో ఉన్నది.

**9. మూసీనదికి అడ్డముగా ఆనకట్ట నిర్మాణము మరియు పర్రెకాలువ పునరుద్ధరణ, ఎండ్లపల్లి గ్రా॥, సూర్యాపేట మం॥ :-** ఈ పనులకు రూ. 145.10 లక్షలతో, 145 ఎకరములకు నీరందించుటకు పరిపాలన అనుమతి లభించినది. పని పురోగతిలో ఉన్నది.

**10. పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట మరియు చిట్యాల మండలాల పరిధిలోని చిన్ననీటి వనరులు నింపుటకు పిల్లాయిపల్లి ఆనకట్ట నుండి ఫీడర్ చానల్‌ను పొడిగించుట:-** ఈ పనికి 4500 ఎకరములకు నీరందించుటకు మరియు 3218 ఎకరములకు ఆయకట్టు స్థిరీకరించుటకు 729 ఎం.సి.ఎఫ్.టి.ల జల వినియోగ అనుమతి లభించినది. రూ. 2356.80 లక్షలకు పరిపాలన అనుమతి లభించినది. ఇట్టి పనిని 5 భాగములుగా విభజించబడినది. ఇందులో రెండు భాగములకు పని పురోగతిలోనున్నది. మిగతా 3 భాగములకు అంచనాలు తయారు చేయబడుచున్నవి.

**11. చందూరు వాగుకు అడ్డముగా, బంగారిగడ్డ గ్రా॥, చందూరు మం॥ వద్ద నూతన చెరువు నిర్మాణము :-** ఈ పనికి రూ. 114 లక్షలతో, 198 ఎకరములకు నీరందించు లక్ష్యంతో సమగ్ర అంచనాలు పరిపాలన ఆమోదము పొందబడినది. పనిపురోగతిలో ఉన్నది.

* * *

# ఎలిమినేటి మాధవరెడ్డి (శ్రీశైలం) ఎడమగట్టు కాలువ

## ఎ.యం.ఆర్.పి. యూనిట్ 1 & 2 భూసేకరణ నివేదిక

| | |
|---|---|
| తేది 31-3-2005 వరకు భూసేకరణ చేయబడిన భూమి | - ఎ. 9688.15 గుం. |
| వ్యయం | - రూ. 3,510.72 లక్షలు |

## తేది 1-4-2005 నుండి 18-07-2007 వరకు భూసేకరణ వివరములు

| | |
|---|---|
| మొత్తం భూసేకరణకు అందిన ప్రతిపాదనలు | - 11632.17 ఎకరములు |
| సేకరించిన భూమి | - 4581.08 ఎకరములు |
| వ్యయం | - రూ. 4832.07 లక్షలు |
| సేకరించవలసినది | - 7051.09 ఎకరములు |
| డిఎన్. మరియు డిడి ఆమోదించబడిన విస్తీర్ణము (227 కేసులలో) | - 3205.38 ఎకరములు |

## చందనపల్లి నిర్వాసితుల పునరావాసము

రూ. 22.88 కోట్లతో రివైజ్డ్ ప్రతిపాదనలను ప్రభుత్వ పరిపాలనామోదము కొరకు ప్రధాన ఇంజనీరు, (మహబూబ్‌నగర్) హైద్రాబాద్ వారికి పంపనైనది.

| | |
|---|---|
| నష్టపరిహారము | - రూ. 1233.30 లక్షలు |
| మౌళిక సదుపాయాల కల్పన | - రూ. 670.20 లక్షలు |
| ఇతర పనులకు | - రూ. 384.45 లక్షలు |

కేటాయింపు, పునరావాస పనులు పురోగతిలో కలవు.

# పులిచింతల ప్రాజెక్టు

* కృష్ణానదిపై 45.77 టి.యం.సి.ల నీటి నిల్వ సామర్థ్యంతో 13.08 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించుట ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశ్యము.
* జిల్లాలోని 2 మండలాలు సూర్యాపేట డివిజన్‌లో మేళ్ళచెర్వు, మిర్యాల గూడ డివిజన్ లోని మఠంపల్లి మండలాల్లోని 8 గ్రామాలు పూర్తిగా, 3 గ్రామాలు పాక్షికంగా ముంపుకు గురవుతాయి.
* దీనిద్వారా 120 మె.వా. విద్యుత్ ఉత్పత్తి.
* కాల్వగట్లపై 28 లక్షల కొబ్బరిచెట్ల పెంపకం, 43040 టన్నుల పప్పుధాన్యాల అదనపు ఉత్పత్తి.
* 1.015 టన్నుల అదనపు ఉత్పాదకత.
* ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం. 171, తేది 30-10-2003 రూ. 565.87 కోట్లకు పరిపాలనాపరమైన అనుమతి ఇవ్వడం జరిగింది.
* సాంకేతిక, ఆర్థిక పర్యావరణ, అటవీ మరియు ప్రాదేశిక అనుమతులు ఇవ్వడం జరిగింది. పనులు వేగంగా జరుగుతున్నాయి.
* మొత్తం డ్యాం పొడవు - 1289 మీటర్లు
* పూర్తి రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం - 53.340 మీ.
* మొత్తం గేట్లు - 33 గేట్లు
* మొత్తం ప్రాజెక్టు వ్యయం - 710 కోట్లు
* <u>భూసేకరణ వివరములు</u>

| | | |
|---|---|---|
| ముంపుకు గురౌతున్న భూమి | - | 13764.11 ఎకరాలు |
| ప్రభుత్వ భూమి | - | 4419.12 ఎకరాలు |
| ప్రైవేటు భూమి | - | 9344.39 ఎకరాలు |

* ఇప్పటి వరకు సేకరించిన భూమి - 11434.29 ఎకరాలు